విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
18-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 139

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# 20న షెడ్యూల్..

## మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు

- రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా
- మునిసిపల్ ఎన్నికల్లో అత్యంత కీలక ఘట్టం పూర్తి
- 121 మునిసిపల్ చైర్మన్, 10 మేయర్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు
- గెజిట్లు సైతం జారీ.. ఎన్నికల సంఘం పోర్టల్‌లో అప్‌లోడ్
- ఇప్పటికే పోలింగ్‌స్టేషన్ల వారీగా ఫొటో ఓటరు తుది జాబితా ప్రచురణ
- నేడు కేబినెట్ భేటీలో చర్చ..షెడ్యూల్‌పై నిర్ణయం!
- అన్ని కేటగిరీలు కలిపి మహిళలకు 50% రిజర్వేషన్లు

**తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది.**

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది.

2లో

# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

- సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీసేలా చర్యలు
- సికింద్రాబాద్‌పై పోరాటం ఆపేది లేదు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,,ప్రభాత సూర్య :** హైదరాబాద్, సికింద్రాబాద్ కు ఎంతో చరిత్ర ఉందని.. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే



2లో

# నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన

- సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్
- జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సిఎం
- అక్కడే కేబినేట్ భేటీకి ఏర్పట్లు పూర్తి

**వరంగల్,ప్రభాత సూర్య** ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు.

2లో

## మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

- సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాం
- మున్సిపల్ పోరులోనూ బిజెపి హవా చాటుతాం
- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని..

# పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం

పాలమూరు అన్యాయం చేసిన కెసిఆర్.. బిఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం

- పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం
- రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సిఎం రేవంత్



దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం.

2లో

## జనవరి 28 నుండి 31వరకు మేడారం జాతర

కాకతీయ రాజుతో పోరాడి నేలకొరిగిన కోయరాజులు
నాటినుంచే మేడారం జాతరకు శ్రీకారం



# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- చొరబాటుదారులకు తృణమూల్ అండతో నష్టం
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ
- పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్
- మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని


**కోల్‌కతా,ప్రభాత సూర్య :** బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రథమార్ధంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.



2లో

రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు.

- మిగతా 2వ పేజీలో



# ఇరాన్‌లో సర్వత్రా యుద్ధ వాతావరణం

- ఎక్కడ చూసినా అశాంతి, అలజడే
- ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిపేశారు
- భయానక అనుభవాలు పంచుకున్న భారతీయులు
- ఇరాన్ నుంచి స్వదేశానికి రాక

ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా

2లో

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రత్యేక ప్రోత్సాహం
- గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు సిఎం శంకుస్థాపన
- 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న చంద్రబాబు
- గ్రీన్ అమ్మోనియా ఓ మైలు రాయి అన్న పవన్ కళ్యాణ్

**కాకినాడ, ప్రభాత సూర్య :** గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు.




2లో

# జనవరి 28 నుండి 31వరకు మేడారం జాతర

(మొదటి పేజీ తరువాయి)

జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గ్దదెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చుమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

# ఇరాన్‌లో సర్వత్రా యుద్ధ వాతావరణం

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య:** ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. భారతీయులను ఇరాన్ నుంచి ఇండియాకు తరలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాలు కాదు. ఇక.. భారత ప్రభుత్వం అక్కడి పరిస్థితులను బట్టి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరమైతే తప్ప ఇరాన్‌కు ప్రయాణించవద్దని భారతీయులను హెచ్చరించింది. ఇరాన్ ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేయడంతో జనవరి 15 నుంచి రెండు దేశాల మధ్య పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎయిర్ స్పేస్ పరిస్థితులు సాధారణ స్థితిలోకి వస్తున్నాయి. దీంతో భారతీయులు అక్కడి నుంచి ఇండియాకు వచ్చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తమకు ఎంతో సాయం చేసిందని అంటున్నారు.

# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

విధంగా చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తుగ్లక్ గురించి పుస్తకాల్లో చదువుకున్నాం.. ప్రత్యక్షంగా తుగ్లక్ అంటే ఎలా ఉంటాడో కనిపిస్తుందని విమర్శించారు. మొట్టమొదటి పని టీఎస్‌ను టీజీగా చేశారు.. దీనివల్ల ఏ పేదవాడికి న్యాయం జరిగిందో తెలియదు.. తెలంగాణ తల్లిని తీసేసి కాంగ్రెస్ తల్లిని తీసుకొచ్చి పెట్టారన్నారు. ప్రజల దగ్గరికి పాలన పోవాలని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని వీకేంద్రీకరణను ఒక విశాల దృక్పథంతోనే కేసీఆర్ ప్రారంభించారని.. కొత్త గ్రామాలు మండలాలు రెవెన్యూ డివిజన్లు జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని.. హైదరాబాదులోనూ వార్డులను జోన్లను పెంచడం జరిగిందన్నారు. వాటికి అభివృద్ధి నిధులను కూడా అధికంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు.. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్‌కి చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉన్నదని అభిప్రాయపడ్డారు. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సంఘటితమై.. మా పార్టీని ఆహ్వానించడం జరిగిందని.. అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం మా పార్టీకి చెందిన వార అన్నారు. సికింద్రాబాద్లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్నారు.. అధికారం ఇచ్చింది పట్టణాల అస్తిత్వాలను ప్రజల అస్తిత్వాలను గుర్తు లేకుండా చేరుపడం కోసం కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.. 'అధికారం ఇచ్చింది గ్యారెంటీలను అమలు చేయడానికి అధికారం ఇచ్చింది ప్రజలు వారికి మంచి చేయాలని.. కానీ ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేయడం లేదు.. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు.. ఒక్క రోడ్డు కూడా వేయలేదు ఒక ఇల్లు కూడా కట్టలేదు.. కానీ నగరం మొత్తం తన విధ్వంసం ప్రణాళికలతోని ముందుకు పోతున్నారు.. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని శాంతియుతంగా చేపట్టారు.. ప్రజల కోరిక మేరకు ప్రజాప్రతినిధులని కోరిక మేరకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తామని సిద్ధంగా ఉన్నాం..

# మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవు తుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్దాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేండ్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రాంతాల్లో నాయకులు అక్కడే ఉండాలని, బీజేపీ జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

# పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం

**మహబూబ్‌నగర్,ప్రభాత సూర్య:** భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు.

ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా




ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు.

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది



. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళు తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్దిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం

రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు

హైదరాబాద్,జనవరి 17(ఆర్ఎన్ఎ): శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్), రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్), మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్)నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.



# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ

అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం అని అన్నారు. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు అనినారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం అని అన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుందని అన్నారు. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉందని సీఎం అన్నారు. బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో చేస్తున్నారని అభినందించారు. అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ ముందుకెళ్తున్నాం.

# నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు.





# ఆర్కిటెక్చర్ కోర్సు, కెరీర్ అవకాశాలపై అవగాహన

**పటాన్చెరు జనవరి 17ప్రభాత సూర్య:** ఆర్కిటెక్చర్ విద్య, కెరీర్ అవకాశాల గురించి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) డిసెంబర్ 2025 నుంచి జనవరి 2026 వరకు పలు ఔట్ రీచ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. మదీనగూడలోని జెన్ సిస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్చరల్ మోడల్స్, డ్రాయింగులు, ముఖాముఖి ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అలాగే ఆచరణాత్మక, సృజనాత్మక అన్వేషణను ప్రోత్సహించే మందల ఆర్ట్ వర్కుషాపును కూడా నిర్వహించారు. మొత్తం 168 మంది జెన్ సిస్ విద్యార్థులు, ఎనిమిది మంది



ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరువాత, శ్రీ స్వామినారాయణ గురుకుల్ నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు, శ్రీ చైతన్య బాలురు (వివిధ సెషన్లలో 300, 500, 300 మంది), బాలికల (855 మంది) కోసం వరుస ఔట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ అభవాలను, ఆర్కిటెక్చర్ విద్యపై ఆచరణాత్మక అవగాహనను, డిజైన్ ఆలోచనను పెంపొందించడంతో పాటు విభిన్న కెరీర్ అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల న్నింటినీ గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకులు ఆర్.అభిషేక్ కుమార్ సింగ్, ఆర్.స్నిగ్ధరాయ్ సమన్వయం చేశారు. ఇవన్నీ గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క విద్యాపరమైన అవగాహన, కెరీర్ మార్గదర్శనం పట్ల నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తున్నా యనడంలో అతిశయోక్తి లేదు.



## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి17:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చీక్ మద్దూర్ మాజీ సర్పంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరన్న గారి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.నాయకుడు శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పార్టీల అతీతంగా కేకు కట్ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా నా మీద ప్రేమతో పార్టీల కతీతంగా వచ్చి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినందుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్జీస్, సాయికుమార్, సోహెల్, రిపోర్టర్లు రామస్వామి, వరిగుంతం శంకర్, వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 17(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మండల వ్యాప్తంగా 22 మంది లబ్ధిదారులకు 22 లక్షల 2552 రూపాయల విలువ గల చెక్కులను అందించారు... ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## అల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ (ఏఐబీఈ) ఫలితాల్లో సత్తా చాటిన బొబ్బ నవతారెడ్డి..



**చందానగర్ ప్రభాత సూర్య :** బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ ఫలితాల్లో బొబ్బ నవతారెడ్డి ఉత్తీర్ణత సాధించి తన సత్తా చాటారు. న్యాయవాద వృత్తిలో శాశ్వత ప్రాక్టీస్ కోసం అత్యంత కీలకమైన ఈ పరీక్షలో విజయం సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నవతారెడ్డి మాట్లాడుతూ...హక్కు ఉన్నచోట పరిస్కారం , సత్యమేవ జయతే.అనే న్యాయ సూత్రాన్ని నమ్ముకున్నానని, ఇదే స్ఫూర్తితో న్యాయసేవలో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ పరీక్షలో విజయం సాధించినందుకు గాను వారి తండ్రి బొబ్బ విజయ్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు, స్నేహితులు, తోటి న్యాయవాదులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

## బెజవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్న చిర్రా రవీందర్ యాదవ్....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనుక దుర్గమ్మ అమ్మవారిని భారాస రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి యువ నేత చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో అత్యధిక స్థానాలను గెలుచుకుంటాము అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదన్నారు. సీఎంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నింట్లో అగ్రపథంలో నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా నాడు కేటీఆర్ హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టారన్నారు. దాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాపాడటంలో విఫలం అయ్యిం దన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా కేటీఆర్ మార్చారు అన్నారు. సీఎం రేవంత్ పాలనలో కనీసం ఒక్క ఫ్లైఓవర్ కట్టిన పాపన పోలేదన్నారు. హైదరాబాద్ ఖ్యాతిని దిగజార్చారు అని కాంగ్రెస్ సర్కార్ పై చిర్రా రవీందర్ యాదవ్ విమర్శలు చేశారు. గ్రేటర్ లో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు అన్నారు. శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లను గెలిపించుకుంటామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్



సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 17(ప్రభాత సూర్య):** సీఎం కప్ రెండో విడత. విద్యార్థుల్లో, యువతలో క్రీడా స్ఫూర్తి పెంచడానికి సీఎం కప్ దోహదపడుతుందాని, పల్లెల నుండి ప్రపంచ స్థాయికి విజేతల కొరకు సీఎం కప్ అని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ సందర్భంగా అన్నారు. సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పైన చూపిన సర్కులర్ నాలుగు క్లస్టర్ ఫిజికల్ డైరెక్టర్, మన మండల విద్యాధికారి వీటికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇతర విషయములు చూసుకుం టారు. ముందుగా గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గం స్థాయి, జిల్లా స్థాయి లో పోటీలు జరుగును అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈఓ, ఎంపీఓ, ఎస్సై, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు సొంత వాహనాలు సమకూర్చడం అభినందనీయం....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** దోమల నివారణకు సొంత నిధులతో వాహనాలు సమకూర్చడం అభినందనీయమని బి ఆర్ ఎస్ పార్టీ అభినందనియం అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శేరిలింగంపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దోమల నివారణ వాహనాలను తెలంగాణ భవన్ లో కేటీఆర్ పరిశీలించారు. .ప్రభుత్వం, జిహెచ్ఎంసి అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టడం లో విఫలం కావడంతో స్వంత ఖర్చు లతో దోమల నివారణ వాహనాలను కొనుగోలు చేసినట్లు నరేందర్ యాదవ్. తెలిపారు. ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని పొట్ట నరేందర్ యాదవ్ దోమల నివారణ కోసం తీసుకున్న చర్యలను అభినందించించారు.

## శ్రీ సోమనాథ క్షేత్రంలో... అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**చౌటుప్పల, జనవరి 17(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనీ శ్రీ సోమనాథ క్షేత్రం లో మాస శివరాత్రి సందర్భంగా శనివారం అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించారు. భక్తులు దంపతులుగా యజ్ఞంలో పాల్గొన్నారు. యాగానంతరం శ్రీ సోమనాథ మహర్షి కి హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. శ్రీ సోమనాథ మహర్షి ప్రవేశపెట్టిన మనోయోగ సాధన, ప్రకృతి శక్తి ప్రయోగం, యోగ సాధన పద్ధతులను శిక్షకుడు మండలోజు సుభాష్ చంద్ర చారి వివరించారు. 2026 సంవత్సర క్యాలెండర్ ను డాక్టర్ వేముల నరసింహబి యమున దంపతులు, సూరోజు సత్యనారాయణ, బత్తుల శ్రీశైలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సోమనాథ క్షేత్రం అధ్యక్షుడు బడుగు నరసింహ, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, రవీందర్, కృష్ణమూర్తి, రామ్ రెడ్డి, ఈశ్వరయ్య, బడుగు బాలరాజు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.



# ఎస్ఐఎస్ఎఫ్--2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



### విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్

### సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన విద్యాశాఖ డైరెక్టర్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 17 :** రాష్ట్రం, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (ఎస్ఐఎస్ఎఫ్)--2026 నిర్వహణకు అన్ని విధాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈనెల 19 నుంచి రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026 ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గాడియం స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగి సైన్స్ ఫెయిర్‌కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు. ప్రధానంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా చర్యలు, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సౌత్ ఇండియా నలుమూలల నుంచి విద్యార్థులు, ఉపా ధ్యాయులు, శాస్త్రవేత్తలు, అతిథులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సమర్థవం తంగా చేయాలన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించేందుకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు. సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు కూడా సులభంగా చేరుకునేలా, స్పష్టమైన సూచికలు, భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీరు తదితర విభాగాల కమిటీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొననున్న విద్యార్థులు ఆనందంగా, ఉల్లాసంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారె డ్డి, నోడల్ అధికారి లింబాజీ, ప్రింట్ మరియు మీడియా కమిటీ కన్వీనర్ ఎండి. జాకీర్ హుస్సేన్ మండల విద్యాశాఖ అధికారులు, నాగేశ్వర్ నాయక్, రాములు, విద్యాసాగర్, విజయకుమార్, వెంకట్ నర్సిములు, అనురాధ వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఈనెల 19న ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 17:** ఈ నెల 19వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక పనుల్లో జిల్లా అధికారులు నిమగ్నమై ఉన్న నేపథ్యంలో, ఈ నెల 19న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఎస్ఎస్సీ కానిస్టేబుల్ లో ఉద్యోగాలు సాధించిన యు ఎఫ్ జె కోచింగ్ విద్యార్థులు

### కోచింగ్ సెంటర్ సంస్థ డైరెక్టర్ వద్దిరెడ్డి ప్రశాంత్ రెడ్డి




**నల్గొండ- ప్రభాత సూర్య:** సాయుధ బలగాల్లో వివిధ కేటగిరీల్లో ఉద్యోగాల భర్తీకి ఎస్ఎస్సీ నిర్వహించిన కానిస్టేబుల్ జీడీ పరీక్ష తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా ఎఫ్ జె కోచింగ్ సెంటర్ సంస్థ డైరెక్టర్ వద్దిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ నుంచి సిఆర్పిఎఫ్ , సిఐఎస్ఎఫ్, ఐ టి బిపి ఎస్ ఎస్ బి, ఏ ఆర్ , ఎస్ ఎస్ ఎఫ్ బిఎస్ఎఫ్ వంటి వాటిలో 11మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని అలాగే యు ఎఫ్ జె కోచింగ్ సెంటర్ నుంచి ఇప్పటివరకు 120 మందికి పైగా ఉద్యోగాలు సాధించిన తెలియజేశారు, విద్యార్థులలో సరైన పట్టుదల, నిరంతరం కృషి, సరైన కోచింగ్ ఉంటే లక్ష్యాలను చేరడం సులభతరం అవుతుంది అని ఆయన తెలిపారు, విద్యార్థులకు కేవలం పదవ తరగతి పాస్ అయి 18 సంవత్సరాలు ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి త్వరలో వేలకు పైగా ఉద్యోగాలు రానున్నాయి అని కూడా ఆయనా గుర్తుచేశారు. ఉద్యోగాలు సాధించిన వారిలో సందీప్, రాజేష్, వెంకటేశ్వర్లు, శశి కుమార్, శ్రీకాంత్, అజయ్, చందు, రాజు, కార్తీక్, సాయిరాజ్, రాము చిన్న సైదులు.

## అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఎలికట్టి భరత్



**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ జనవరి 17:** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో శనివారం భక్తిశ్రద్ధలతో అఖండ జ్యోతి నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామమంతా "అమ్మా శరణం తిరుపతమ్మ శరణం, స్వామి శరణం గోపయ్య శరణం" అనే నామస్మరణంతో మార్మోగుతూ భక్తిమయ వాతావరణం నెలకొంది. సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఈ అఖండ జ్యోతి కార్యక్రమంలో స్వాములు నియమ నిష్ఠలతో మాలధారణ చేసి, శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి అనుగ్రహం కోసం భజనలు, సంకీర్తనలు ఆలపించారు. అఖండ జ్యోతి ప్రజ్వలనతో గ్రామం మొత్తం దైవకాంతితో వెలిగిపోయి, ప్రతి భక్తుని మనసు ఆధ్యాత్మిక భావాలతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఎలికట్టి భరత్ గారు హాజరై జ్యోతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ సంప్రదాయాలు, ఆచారాలు, ధార్మిక కార్యక్రమాలు తరతరాల వరకు నిలవాలంటే ఇలాంటి భక్తి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. స్వాములు దీక్షా నియమాలు పాటిస్తూ సమాజానికి ధర్మబద్ధమైన మార్గదర్శకులుగా నిలవాలని పలు సూచనలు చేశారు. అలాగే గ్రామ ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించడంలో నామస్మరణకు విశేష ప్రాధాన్యత ఉందని తెలిపారు. శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి కృపతో లక్ష్మీదేవి గూడెం గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంటా స్వాతి, నరసయ్య, గురు స్వామి వెంకట స్వామి, లక్కపాక నాగయ్య స్వామి, చింతకాయల గురవయ్య స్వామి, పేరపాక జోజయ్య స్వామి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో శనివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వరంగల్ నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు శ్రీమతి తాడూరి రేణుక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. శ్రీకృష్ణ సత్య కూచిపూడి నృత్య రూపకం ఎంతగానో అలరించింది. వెన్నెల హాస్య, సుదీప్తి, విలసిని, లాస్య, సాయికృతిక, స్వాతి, కృతిక రాజ్, సంధ్య రాణి , ఆకాంక్ష, స్వజిత, సమన్వి, వాసవి, నైవేద్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ప్రజా ప్రభుత్వం అంటే దళితుల ఇల్లు కూల్చడమా

### రాములు ఇంటిని కూల్చిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

### పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి.

### ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

### నేడు సజ్జా పూర్ గ్రామంలో సిపిఎం బృందం పర్యటన



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 17:** ప్రజా ప్రభుత్వం అంటే దళితుల ఇల్లు కూల్చడమేన అని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రశ్నించారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఈరోజు కోహిర్ మండలం సజ్జా పూర్ గ్రామంలో సిపిఎం బృందం రాములు కుటుంబాన్ని కలిసి పరామర్శించటం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో దళితుడు రాములు తమ స్వంత భూమిలో ఇల్లు నిర్మించుకుంటే అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని కూల్చివేసిన ప్రసాదరెడ్డి అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ప్రకృతి వనం కోసం అతని భూమిని తీసుకొని ప్రత్యామ్నాయం చూపకపోవటం అన్యాయం అన్నారు. అతనికి న్యాయం చేయకుండా బాధిత దళిత కుటుంబంపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలన్నారు. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయలేదని కక్ష సాధింపు చర్యల్లో బాగంగా ఇలాంటి ఘటనకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న రాములు ఇంటినీ జేసీబీ తో తొలగించటం దుర్మార్గం అని అన్నారు. పెత్తందారి వర్గాలకు కొమ్ముకాస్తున్న పంచాయతి కార్యదర్శినీ తక్షణం సస్పెండ్ చేయాలని అన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని తన స్థలంలోనే ఇంటి నిర్మాణం చేసుకునేందుకు అధికారులు అన్ని రకాల అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. =ఎశీ, రెవిన్యూ అధికారులు గ్రామాన్ని సందర్శించి బాధిత రాములు కుటుంబంకు న్యాయం చేయాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాంచందర్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పి అశోక్, శివ, మహేశ్, కుమార్, బాధితులు రాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ








**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 17 :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని అందోల్ బి జోగిపేట్ , గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, ఇస్నాపూర్ , జిన్నారం , కోహిర్, నారాయణఖేడ్, సదాశివపేట్, సంగారెడ్డి, జహీరాబాద్ మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు.కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు మాధురి, ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు.జిల్లాలోని సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు, అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు, గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని18 వార్డులు, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు , ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు, సదాశివ పేట మున్సిపల్ పరిధిలోని 26 వార్డులకు, జహీరాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 37 వార్డు స్థానాల కోసం ఎస్.సి, ఎస్సీ(మహిళా), ఎస్.టి, ఎస్టీ(మహిళా), బి.సి, బీసీ(మహిళా), అన్ రిజర్వుడు, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీల రిజర్వేషన్లను నిబంధనలను అనుసరిస్తూ ఖరారు చేశారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి 1 వార్డు కేటాయించబడగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 3 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు ఖరారయ్యాయని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. అదేవిధంగా బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు జనరల్ కేటగిరీకి 8 , అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 11 వార్డులు రిజర్వ్ అయ్యాయని వివరించారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డు కేటాయించబడిందని ఆమె వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 9, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 10 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.సదాశివపేట మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 5 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.జిన్నారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.కోహిర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.గడ్డపోతారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒకటి, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 5, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.ఇంద్రేశం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి మూడు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వుడ్ కేటగిరీలకు కేటాయించిన వార్డుల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మహిళలకు రిజర్వ్ చేసిన వార్డులను డ్రా విధానంలో ఎంపిక చేసి ప్రకటించినట్లు తెలిపారు.రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో జెడ్పి సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హెటెరో డ్రగ్స్ యూనిట్-1 ను తక్షణమే మూసివేయాలి: టీపీజే ఏసీ డిమాండ్

## దోమడుగు గ్రామ మహిళల ఉద్యమ స్ఫూర్తి అభినందనీయం.. పీసీబీ మొక్కుబడి ఆదేశాలపై అభ్యంతరం







**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 17:** దోమడుగు గ్రామంలోని నల్లకుంట చెరువును విషపూరితం చేస్తూ, ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న హెటెరో డ్రగ్స్ యూనిట్-1 పరిశ్రమను తక్షణమే మూసివేయాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) సంగారెడ్డి జిల్లా చైర్మన్ వై. అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.?పండుగ పూట కూడా తమ ఉనికి కోసం, కాలుష్య రహిత భవిష్యత్తు కోసం దోమడుగు గ్రామ మహిళలు చేపట్టిన పోరాటం అత్యంత చైతన్యవంతమైనదని, వారి ఉద్యమ స్ఫూర్తికి అభినందనలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఐఐటీ హైదరాబాద్, పీసీబీ ల్యాబ్ నివేదికలు నల్లకుంట చెరువు గులాబీ రంగులోకి మారడానికి హెటెరో పరిశ్రమ నుండి విడుదలైన రసాయనాలే (సెర్ట్రేలినే హెచ్ సి ఐ వంటివి) కారణమని శాస్త్రీయంగా ధృవీకరించాయి.పీసీబీ తాజాగా జారీ చేసిన ఆదేశాలు (డైరెక్షన్స్ ఆర్డర్) కేవలం పరిశ్రమ లోపల చిన్నపాటి మరమ్మతులకు పరిమితమయ్యాయి. తీవ్రమైన పర్యావరణ విధ్వంసం చేసిన పరిశ్రమపై ' పొల్యూటర్ పేస్ ప్రిన్సిపల్స్ ' ప్రకారం భారీ జరిమానా విధించకపోవడం, చెరువు శుద్ధికి స్పష్టమైన గడువు ఇవ్వకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. గత 12 ఏళ్లుగా ఈ ప్రాంతంలో కాలుష్యం వల్ల క్యాన్సర్, గర్భాశయ సమస్యలు మరియు శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయని బాధితులు మొరపెట్టుకుంటున్నా, ప్రభుత్వం కేవలం హెచ్చరికలకే పరిమితం కావడం దారుణమన్నారు. హెటెరో డ్రగ్స్ యూనిట్-1 పరిశ్రమను శాశ్వతంగా మూసివేయాలి.?కంపెనీ ఖర్చుతోనే నల్లకుంట చెరువును మరియు భూగర్భ జలాలను పూర్తిస్థాయిలో శుద్ధి చేయాలి.?కాలుష్య బాధితులకు తగిన వైద్య సదుపాయాలు, నష్టపరిహారం చెల్లించాలి.రాజకీయ అండదండలతో నిబంధనలను ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం ఆపాలి. దోమడుగు గ్రామ ప్రజల పోరాటానికి టీపీజే ఏసీ అండగా ఉంటుంది. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అన్నారు.



## ఘనంగా దమయంతి శృతి జన్మ దిన వేడుకలు.. పాల్గొన్న ప్రముఖులు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి కుమార్తె ముద్దంగుల దమయంతి శృతి పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని తన స్వగృహం నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో మియాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, అడ్వైజర్ వీరమల్ల సంగీత వీరేందర్ గౌడ్ , శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఛైర్ పర్సన్ వుయ్యూరు శ్రీదేవి గౌడ్,వైస్ ఛైర్ పర్సన్ నల్ల హేమలత రెడ్డి, సభ్యులు వుయ్యూరు రాంబాబు , నల్ల సంజీవ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ పుట్టినరోజు వేడుకల సందర్భంగా నిరుపేదలకు, మున్సిపల్ కార్మికులకు దుస్తులు, చీరలు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షుడు మాదిరెడ్డి మోహన్ రెడ్డి, కూకట్ పల్లి 121 డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, హఫీజ్ పేట్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు పరమేశ్వర్, ఉపాధ్యక్షులు బ్రహ్మానందం నాగరాజు.తదితరులు పాల్గొని ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేసినారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు....

### మాదాపూర్ లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం.....




మాదాపూర్ ప్రభాత సూర్య : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరైవ్ అలైవ్ కార్యక్రమంలో లో భాగంగా సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి 100 ఫీట్ రోడ్‌లోని పంచకట్టు హొటల్ సమీపంలో ఉన్న బ్లాక్ స్పాట్ వద్ద రోడ్డు భద్రతపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది వాహన వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. "సురక్షితంగా ప్రయాణించి గమ్యానికి చేరుకోవడం" అనే ముఖ్య ఉద్దేశంతో వాహనదారులకు అవగాహన కల్పించారు .ప్రధానంగా క్రింది అంశాలపై వివరించబడింది.హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం మద్యం సేవించి వాహనం నడపకూడదని రాంగ్ రూట్‌లో వాహనం నడపకుండా ఉండడం మైనర్లకు వాహనాలు అప్పగించకుండా ఉండడం నిర్లక్ష్యంగా వాహనం నడపకుండా ఉండడం మలుపులు, లైటింగ్ లేని ప్రదేశాల్లో నెమ్మదిగా వాహనం నడపడం ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ఓవర్ లోడెడ్ వెహికిల్ ను నో ఎంట్రీ సమయంలో సిటీ లోకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో మాదాపూర్ డి.ఐ. విజయ్ కుమార్ , ట్రాఫిక్ సీ.ఐ .శ్రీధర్ ఎస్.ఐ లు రమణ, బలరాం ల తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామిజి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 17(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో శ్రీ అన్నపూర్ణేశ్వరీ నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ షష్టి వార్షికోత్సవం, గీత యజ్ఞ జ్ఞానం, శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి సమేత కాశీ విశ్వనాథ కళ్యాణ మహోత్సవము, ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామీజీ ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, బాలు నాయక్, కొండ రవి,శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాదులా నల్లగొండను అభివృద్ధి చేస్తా

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్లగొండ కార్పొరేషన్ గా అప్గ్రేడ్ కావడంతో, హైదరాబాద్ మాదిరిగా నల్లగొండను అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ ,శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం 48 వ వార్డు చింతల్ పార్కులో 2.25 కోట్లతో చింతల్ పార్క్ రాంనగర్ పార్క్, మామిల్లగూడెం పార్క్, రాజీవ్ పార్కుల,అభివృద్ధి పనులకు 1, 50 కోట్లతో ఎన్జీ కాలేజీ నుండి రామగిరి వరకు రహదారి విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18.7 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్లు తెలిపారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కావటం వల్ల కేంద్రం నుండి నేరుగా నిధులు తెచ్చేందుకు అవకాశం ఉందన్నారు,25 నెలల్లోనే కార్పొరేషన్ తీసుకువచ్చానని గతంలో కన్నా ఇంకా వేగంగా నల్గొండను అభివృద్ధి చేసుకోవడానికి ఆస్కారం ఉందన్నారు. హైదరాబాద్ లా నల్గొండను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.నల్గొండ కార్పొరేషన్ లో ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ తో పాటు, 700 కోట్లతో ఓఆర్ఆర్ నిర్మాణం పనులు నడుస్తున్నాయన్నారు. ధర్వేశిపురం వరకు 6 లైన్ల రోడ్.140 కోట్లతో బ్రహ్మ గారి గుట్ట ,లతీప్ సాబ్ దర్గా గుట్ట అభివృద్ధి. దొరేపల్లి ,అనంతారం వరకు రోడ్లు.ఎస్ఎల్ బిసీని పూర్తి చేయడమే లక్ష్యం . ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్ కి 450 కోట్లు మంజూరు చేయించాను.బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా మునుగోడు, చండూరులకు సైతం సాగునీరు. నల్గొండ ప్రజలందరూ మాట సమరస్యంతో శాంతియుతంగా ఉండాలన్నారుకార్పొరేషన్ అభివృద్ధికి సహకారం అందించాలని రాజకీయాల కతీతంగా నల్గొండను అభివృద్ధి చేస్తామని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం. కార్పొరేషన్ పరిధిలో అన్ని వార్డులో సిసి రోడ్లు భూగర్భ మురికి కాలువలతో అభివృద్ధి చేస్తాం.నల్గొండ కార్పొరేషన్ ను సీఎంకు గిఫ్టుగా ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నాల్ల వెంకటేశ్వర్లు పారేపల్లి శ్రీనివాస్, బోనగిరి ప్రభాకర్, నాంపల్లి మనోహర్, రాచకొండ గిరి , భావన శ్రీనివాసరావు, పాదం అనిల్ , నల్గొండ అశోక్,గట్టు వెంకన్న, గట్టు రాము, కత్తుల కోటి నాంపల్లి నరసింహ, మాజీ కౌన్సిలర్లు, ప్రతి క్ ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిరాయిండ్లలో ఉండే వారి కష్టాలు నాకే ఎక్కువ తెలుసు.

## జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 17:** సంగారెడ్డి మున్సిపాలిటీ లో 2012-2013 లో ఇళ్ల పట్టా పొందిన వారితో పాటు ఇంటి స్థలం లేనివారితో సంగారెడ్డి గంజ్ మైదాన్ లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల ముఖా ముఖి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ కిరాయి ఇళ్లలో ఉండేవాళ్ల కష్టాలు నాకే ఎక్కువగా తెలుసు 22 సంవత్సరాలు కిరాయి ఇంటిలోనే ఉన్న.. అందుకే మీకు సొంత ఇంటి జాగ ఉండాలని ప్రయత్నం చేస్తున్నాను అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలోనే అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సంగారెడ్డిలోని 5500 పేద ప్రజలకు 80 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇప్పించాను ఆ రోజు మీకు అలియాబాద్, తోగర్ పల్లిలో నేను ఇప్పించిన స్థలాలను బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో వేరే పనులకు తీసుకున్నారు. మీలో ఒక్కరైనా మీకు ఇచ్చిన స్థలాల గురించి పదేళ్లలో ఎందుకు ప్రశ్నించలేదు అందుకే మళ్ళీ మీకు 80 గజాల స్థలం ఇవ్వడానికి సంగారెడ్డి, కంది మండలాల్లో 200 ఎకరాల స్థల సేకరణ చేయడానికి కలెక్టర్ తో కూడా మాట్లాడాను ఈ జనవరి నెల నుండే ప్రాసెస్ స్టార్ట్ చేస్తున్న వచ్చే నవంబర్ వరకు ఒక కొలిక్కి తీసుకొస్తాను.భూసేకరణ కాగానే మళ్ళీ మీతో మీటింగ్ పెడతా సర్టిఫికెట్లు లేనొల్లు సైతం మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకొం డి? వెయ్యి నోటు కోసం క్వార్టర్ సీసా కోసం మీ జీవితాలను ఆగం చేసుకున్నారు.. మళ్ళీ ఆగం కాకండి ప్రతీ నెల 5 వేల రూపాయలు ఇంటి కిరాయి చెల్లిస్తే ఏడాదికి 60 వేలు పదేళ్లకు 6 లక్షలు నష్టపోయారు ఆరోజే మీరు ఆలోచించి నిర్ణయం తీసుకుంటే ఈ 6 లక్షల రూపాయలు మీకు మిగిలేవి కదానన్ను ఒడగొట్టారని నేను ఏనాడు బాధపడలేదు ఒక రకంగా మంచి పనే చేశారు.నేను ఓడిపోవడం వల్ల నా భార్య నిర్మల కార్పొరేషన్ చైర్మన్ అయ్యింది నాలుగున్నరేళ్లు నేను పైసలు పంచుతా.. నా దగ్గర డబ్బులు ఉంటాయి..కానీ ఎన్నికలప్పుడే పైసలు ఉండవు.. నాకు అదే శాపంవాళ్ళ లాగా నేను కూడా ఓటుకు వెయ్యి ఇయ్యామంటే ఇస్తా.. కానీ నాది అలా ఆలోచించే స్వభావం కాదు..పదేళ్లు అధికారం లేదు. ఇప్పుడు అధికారం లో ఉన్నా, నా మాట చెల్లుతది, సీఎం రేవంత్ రెడ్డి నేను చెబితే వింటడు.జగ్గారెడ్డి గా నేను మాట ఇస్తున్నా.. సంగారెడ్డి లో ఇల్లు లేని ప్రతీ పేదవాడికి 80 గజాల స్థలం ఇస్తాను. జగ్గారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీని సంగారెడ్డికి పిలిచి ఇన్సల్ట్ చేశానేమో అని నేను ఫీల్ అయ్యా ను అని అన్నారు. నాకోసం రాహుల్ గాంధీ సంగారెడ్డికి వచ్చి నన్ను గెలిపించాలని ప్రచారం చెస్తే నన్ను ఇక్కడ ఓడించారు. అందుకే సంగారెడ్డిలో నేను ఎమ్మెల్యేగా జీవితంలో పోటీ చేయనని అన్నారు. నా భుజంపై చేయి వేసి జగ్గారెడ్డిని గెలిపించాలని అడుగుతే నన్ను ఇక్కడ వారు ఓడించారన్నారు. నా జీవితంలో ఇది మర్చిపోలేని రోజు అని తెలిపారు. నా ఓటమికి కారణం పేద ప్రజలు కాదు.. ఇక్కడి మేధావులు... పెద్దల తప్పన్నారు. రాబోయే కాలంలో సంగారెడ్డిలో నా భార్య నిర్మల పోటీ చేసిన కూడా నేను ఎలక్షన్ ప్రచారానికి రానని తెలిపారు. రాష్ట్రంలో నేను ఎక్కడైనా వెళ్లి ప్రచారం చేస్తా గాని సంగారెడ్డిలో మాత్రం ప్రచారం చేయనని తెలిపారు.

# చిన్ననాటి నుండే హెల్త్ ఫిట్నెస్ ఉండాలి





చిన్నప్పటినుండి చదువుకు ఎంత ప్రాముఖ్యత ఇస్తామో క్రీడలకు కూడా అంతే ప్రాముఖ్యత ఇవ్వాలి

వేల కోట్ల రూపాయల ఆస్తులున్న ఆరోగ్యం లేకపోతే ఏమీ చేయలేం

ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఆడటం ఎంత ముఖ్యమో నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవడం, మద్యపానానికి డ్రగ్స్ కి దూరంగా ఉండడం కూడా అంతే ముఖ్యం

క్రీడలు ఆడాలంటూ యువతకు పిలుపు

మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ కోసం నేను తీసుకున్న మద్యం షాపుల సమయపాలన నిర్ణయాన్ని సహకరించాలని యువతకు చేతులు జోడించి చెప్తున్నా

మద్యానికి డ్రగ్స్ కి బానిసైన యువత తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంతా కాదు

మద్యపానానికి డ్రగ్స్ కి బానిస కాకుండా సమాజాన్ని చైతన్యం చేయడంలో యువత కీలకపాత్ర పోషించాలి

క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 17(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ 5 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటి బహుమతి గెలిచిన చిమిర్యాల టీం ఫైటర్స్ కి, రన్నరప్ గా నిలిచిన నారాయణపూర్ మండల కేంద్రంకి చెందిన బిజెఆర్ యూత్ టీం లతో పాటు ఈ టోర్నమెంట్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందచేసారు... చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడలు ఆడడం కూడా అలవాటు చేసుకోవాలని.. ప్రస్తుత సమాజంలో నాణ్యమైన ఆహారం దొరకడం లేదని ఆ ఆహారం తినడం వల్ల అనారోగ్య ల బారిన పడుతూ తొందరగానే మృతి చెందుతున్నారని, అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతిరోజు వ్యాయామం క్రీడలు ఆడితే శారీరక ఆరోగ్యం మెరుగవుతుందని తద్వారా చాలా కాలం జీవించొచ్చు అని అన్నారు... వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నా కూడా ఆరోగ్యంగా లేకపోతే దేనికి పనికిరామని, ఆరోగ్యంగా ఉండాలంటే ఒకవైపు వ్యాయామం క్రీడలాడుతూ నాణ్యమైన ఆహారం తీసుకుంటూ, మరోవైపు మద్యానికి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని కోరారు... మద్యానికి డ్రగ్స్ కు అలవాటైన యువత తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంత కాదని మద్యపానానికి డ్రగ్స్ కు బానిసలు కాకుండా సమాజాన్ని చైతన్య చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు...

**క్రీడలు ఆడాలని యువతకు పిలుపునిచ్చారు**

మునుగోడు నియోజకవర్గంలో మద్యాన్ని నియంత్రించడానికి మద్యం షాపుల సమయపాలనలో తీసుకొచ్చిన మార్పులకు అనుగుణంగా యువత సహకరించాలని చేతులు జోడించి చెబుతున్నానన్నారు.. నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఆడడానికి త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేయి స్తానని హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ స్పాన్సర్లు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ముద్దంగుల నరసింహ, దోనూరి జైపాల్ రెడ్డి, రాపర్తి సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బంధుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిరి చంద్రారెడ్డి, ఎస్ ఎం పి ఎల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు, అధ్యక్షులు కొండ నవీన్ గౌడ్, సూరపెల్లి వెంకటేష్, రాచకొండ రమేష్ బాబు, పున్నం యాదగిరి, విడం సాయి కిషోర్ నేత, పల్లె ఆనంద్, మిరియాల శ్రీహరి, ఉప్పల మణిదీప్, ప్రణయ్, శశి, ఏపూరియోగి, చెరుక యశ్వంత్, భరత్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి





## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 17 :** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీలో స్తానిక బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శనివారం పర్యటించారు.మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డులలో ప్రజలతో నేరుగా మాట్లాడా రు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల ను అమలు చేయకుండా ఓట్లు అడుగుతే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పిమో సం చేశారని,దానికోసం ఒక్కొక్క మహిళకు గాను 62,500 రూపాయలు ప్రభుత్వం బాకిపడింద న్నారు.వృద్ధులు,వికలాంగులకు పెన్షన్లు పెంచుతామని చెప్పిఇప్పటివరకు పెన్షన్ పెంచకుండా ఒక్కొక్క వృద్ధునికి 50 వేల రూపాయలు బాకీ పడ్డారని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.అదేవిధంగా మహిళలకు తులం బంగారం ఇస్తామని ఇప్పటివరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆమె ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు.ఫీజు రీయింబర్స్ మెంటు కింద కొన్ని కోట్ల రూపాయలు బాకీ పడ్డారని విమర్శించారు.రైతు రుణ మాఫీ రెండు లక్షలు చేస్తామని,చెయ్యలేదని,రైతు భరోసా ఇస్తామని ఇప్పటివరకు లక్షా పన్నెండు వేల రూపాయలు ప్రభుత్వం బాకిపడిందన్నారు.రైతు కూలీలకు కౌలుకింద నెలకు 12 వేల రూపాయలు ఇస్తామని ఇవ్వలేదన్నారు.నిరుద్యోగ యువతి, యువకులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 4000 వేల రూపాయలు ఇస్తామని ఇవ్వలేదన్నారు.ఒక్కరికి 96000 వేల రూపాయల చొప్పున బాకీ పడ్డారని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.అదే విధంగా మహిళలకు బస్సు ఫ్రీ ఇవ్వడం వల్ల ఆటో వాళ్లు నష్టపోతున్నారని,వారికి నెలకు 2000 వేల రూపాయలు ఇస్తామని ఇవ్వలేదన్నారు.కావున కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని,అన్ని,రంగాల వారిని మోసం చేస్తూ వారికి ఇవ్వాల్సిన పథకాలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు.నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి బి ఆర్ ఎస్ హాయంలో మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేశామని తెలిపారు. అందుకని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బేగంపేటలో కలకలం రేపుతున్న పులి అడుగులు

**రాజపేట, జనవరి 17(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బేగంపేట గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇటీవల కనిపించిన పులి అడుగులు గ్రామస్తులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి.నీల బాలకృష్ణ పొలాల వద్ద పులి అడుగుల ముద్రలు స్పష్టంగా కనిపించడంతో విషయం ఒక్కసారిగా గ్రామమంతా వ్యాపించింది.గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి ప్రాంతాన్ని పరిశీలించి,పులి నిజంగా ఉన్నదా లేదా అనే విషయంపై ఆరా తీస్తున్నారు.బేగంపేట గ్రామంలో గస్తీ పెంచి,ప్రజలకు తగిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని,ఈ ఘటనపై అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకొని ప్రజలకు భద్రత కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఒక్క ఛాన్స్ ప్లీజ్..!

## మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా ..కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్: రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని ఒప్పించి కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తాం. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుండి వస్తున్న నిధులతోనే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా కూడా పట్టణ స్థానిక సంస్థల్లో ఖర్చు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి,అని సవాల్ విసిరారు. సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన 'బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనం'లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:




కాంగ్రెస్ పార్టీ 'జై శ్రీరాం' అంటే కూడా భయపడుతోంది. జై శ్రీరాం బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. చెక్ చేసుకోవాలని ఎంపీ అరవింద్ అంటే గాంధీ భవన్ లో బీజేపీ సభ్యత్వాలపై ఆరా తీస్తున్నారట. ప్రజలంతా బీజేపీ కార్యకర్తలు, నాయకులను చూడగానే 'జై శ్రీరాం' అని అంటున్నారు. శ్రీరాం వారసులు బీజేపీ వాళ్లేనని జనమే గుర్తించారు.

ఫిబ్రవరి 15లోపు ఎన్నికలు జరిగే అవకాశముంది. ఈనెల 28లోపు షెడ్యూల్ వెలువడే అవకాశముందని చర్చ జరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు లక్కీ హ్యాండ్. రాష్ట్రమంతా బీజేపీకి మంచి వాతావరణం ఉంది. గతంకంటే అధిక పంచాయతీ స్థానాలను గెలుచుకున్నాం. అర్బన్ లో బీజేపీకి పూర్తి అనుకూలంగా ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటాం. ఆయన ఆధ్వర్యంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామేమో.

క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ కాంగ్రెస్ లోకి వెళతారు. ఆ పార్టీ నుండి పోటీ చేయడానికి ఆసక్తి కూడా చూపడం లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉండబోతుంది.కరీంనగర్, నిజామాబాద్, బైంసా, నిర్మల్ వంటి ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుందనే సర్వేలు చెబుతున్నాయి. కానీ డీలిమిటేషన్ పేరుతో ఓట్లను తారుమారు చేసి ఎంఐఎంకు ఎక్కువ సీట్లు వచ్చేలా కాంగ్రెస్ కుట్ర చేసింది. మజ్లిస్ పార్టీలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గం కాంగ్రెస్ తో, ఇంకో వర్గం బీఆర్ఎస్ తో కలిసి పనిచేస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ కు 10, 12 సీట్లు వచ్చినా అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ సహకారంతో మేయర్ సీటును కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. అదే సమయంలో ఆ పార్టీలకు డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి, ప్రజా సమస్యలు, హిందుత్వ అంశాలే బీజేపీ ప్రధాన ఎజెండా. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2014కు ముందు, ఆ తరువాత జరిగిన అభివృద్ధి గురించి బేరీజు వేయాలని ప్రజలను కోరదాం. మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులవల్లే. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, అమ్రుత్ పథకాల పేరుతో వేల కోట్ల నిధులిస్తోంది. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరదాం. అప్పుడు ప్రజల్లో బీజేపీకి ఎందుకు అవకాశం ఇవ్వాలనే అంశంపై చర్చ జరుగుతుంది. బీజేపీని అత్యధిక మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను అప్పగిస్తే... కిషన్ రెడ్డి, రామచంద్రరావు, నేను ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసి ఒప్పించి ఆయా మున్సిపాలిటీలకు అధిక నిధులు తెస్తాం. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి పేరుతో బీజేపీ ప్రజల్లోకి వెళుతుంటే... మజ్లిస్ తో కలిసి కాంగ్రెస్, బీఆర్ఎస్ మతం పేరుతో ఎన్నికల్లో వెళ్లాలని చూస్తున్నాయి.

## అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### కారు పల్టీలు కొట్టడంతో ఇద్దరు టీచర్ల మృతి

### మరో ముగ్గురు టీచర్లకు తీవ్ర గాయాలు

సూర్యాపేట: అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులున్న కారు.. స్కూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం.. శనివారం స్కూళ్లు తెరుచుకోవడంతో రోజువారీ విధుల్లో భాగంగా నల్గొండ నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు కారులో బయలుదేరారు. అయితే.. అర్వపల్లి వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయుల్లో కస్తూర్బా గాంధీ ఏఎస్‌వో కల్పన అక్కడికక్కడే మృతి చెందారు. హెడ్‌మాస్టర్ గీత పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆమె ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయులు ప్రస్తుతం.. సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే.. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం నుంచి పాఠశాలలు ప్రారంభం కావడంతో తుంగతుర్తిలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఓ కారులో తుంగతుర్తికి వెళ్తున్నారు. ఈ క్రమంలో అరవపల్లి వద్ద కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది.

## దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల దివ్యాంగులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని, దివ్యాంగులు ఎవరు కోల్పోవద్దని మనోధైర్యంతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.



శనివారం పట్టణంలోని జువ్వాడి భవన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు.దివ్యాంగులకు అవసరమైన స్కూటీలు, బ్యాటరీ వాకర్స్ ,బ్యాటరీ సైకిల్స్, ల్యాప్ టాప్ 5జి ఫోన్ వంటి ఉపకరణాలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ఉచిత ఉపకారణాలు స్కూటీ లు, బ్యాటరీ వాకర్స్ ,బ్యాటరీ సైకిల్ పంపిణీ వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తుందన్నారు.దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే లబ్ది చేకూరేలా మరిన్ని ఉపకరణాలను త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు.. దివ్యాంగుల అవసరాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను రూపొందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని కోరుట్ల కు 13, మెట్ పల్లి 9, మల్లాపూర్ 15, ఇబ్రహీంపట్నం 4 ఉపకరణాలు రాగా అందులో 22 స్కూటీలు, 7 బ్యాటరీ సైకిల్, 8 వీల్ చైర్ ,3 ల్యాప్ టాప్, ఒక 5జి ఫోన్ వచ్చినట్లు కృష్ణారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు అజీజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ ఉపాధ్యక్షులు నయీమ్, నాయకులు రిజ్వాన్ పాషా, చిట్యాల లక్ష్మీనారాయణ, తెడ్డు విజయ్, వెంకటస్వామి, వాసిద్, నజ్జు, దివ్యాంగుల జిల్లా ఉపాధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ రావు, ముజ్జు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## ఉప ముఖ్యమంత్రి ధర్మపురి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అడ్లూరి

ధర్మపురి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధర్మపురి పర్యటన నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం రోజున పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,ధర్మపురి మండలానికి రానున్నారని తెలిపారు. ఆయన పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు



తెలిపారు.ధర్మపురి ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రూ.200 కోట్లతో యంగ్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, గోదావరి నది కలుషితం కాకుండా 17 కోట్లు రూపాయలతో సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.టీఎఫ్ఐడీ ద్వారా రూ.15 కోట్ల ద్వారా ధర్మపురి పట్టణంలో అనేక పనులు చేశామని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు మార్పు, కొత్త స్తంభాల ఏర్పాట్లకు రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.అదేవిధంగా ధర్మపురి పట్టణంలోని అన్ని కుల సంఘ భవనాల నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు..ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ధర్మపురి నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పురపాలక ఎన్నికల హీట్

### నేతల్లో మొదలైన కోలాహలం

మహబూబాబాద్: జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. పురపాలక ఎన్నికలకు త్వరలో షడ్యూల్ వెలువడనుండడంతో పాటు, రిజర్వేషన్లు కూడా కొలిక్కి వచ్చాయి. దీంతో పట్టణాల్లో సందడిమొదలయ్యింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల పురపాలక సంఘాల్లో సామాజిక వర్గాల వారీగా వార్డుల సంఖ్య కోటాను ప్రకటించింది. దీంతో ఆశావాహులు ఏ వార్డులు ఏ కేటగిరికి రిజర్వు కావచ్చు అంటూ అంచనాలు వేస్తున్నారు. దీంతో పట్టణాల్లో సర్వత్రా వార్డుల రిజర్వేషన్లపై చర్చకొనసాగుతుంది. 2011 జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ రిజర్వేషన్లను నిర్ణయించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పురపాలక సంఘం అధికారులు కూడా వార్డుల రిజర్వేషన్ల ఖరారుకు కసరత్తులు చేసి సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్‌కు అందించినట్లు సమాచారం. సమావేశాలు.. సంప్రదింపులు వార్డు కౌన్సిలర్లు, ఛైర్మన్లు/ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు కానప్పటికీ ఇప్పటికే ప్రధాన పార్టీల నాయకులు ఆశావాహుల నుంచి పేర్లను తీసుకోవడంతో పాటు గెలుపు గుర్రాలు ఎవరనే అంశాలపై దృష్టి సారించారు. కాంగ్రెస్, భారాస, భాజపా, సీపీఐ, సీపీఎం పార్టీలు పుర ఎన్నికలకు సై అంటూ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. అధికార పార్టీ పురపాలక సంఘాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఇటీవల మహబూబాబాద్, డోర్నకల్‌లో పర్యటించి అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించి పట్టణంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశంచేశారు. గత నెలలో బిఆర్స్ నేత కేటీఆర్ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరై పురపాలికల్లో కూడా భారాస విజయం సాధించేందుకు సమష్టి కృషి చేయాలంటూ ముఖ్యనేతలకు సూచించి ఉత్సాహాన్ని నింపారు. భాజపా నాయకులు సైతం జిల్లా, పురపాలక సంఘాలవారీగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా పోటీకి మేము సై అంటూ వార్డుల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించారు.

## డాక్టర్ మాధవరెడ్డి గారి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించిన చిన్నారెడ్డి

వనపర్తి: ఉస్మానియా హాస్పటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి 77 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలో జయన్న తిరుమలాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ మా అన్న మాధవ రెడ్డి అతి సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి డాక్టర్ అయి పేద ప్రజలకు సేవ చేశారని తెలిపారు. వనపర్తి పట్టణంలో ప్రతి ఆదివారం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేవారు అని తెలిపారు. వనపర్తి పట్టణంలో గత సంవత్సరం మార్చి 2వ తేదీన జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు జిల్లెల మాధవ రెడ్డి పేరును ఖరారు చేయడం మాధవరెడ్డి సేవలకు దక్కిన గౌరవం అని తెలిపారు. వైద్య పరంగా మాధవ రెడ్డి వనపర్తి కి చేసిన సేవలు మరువలేనివి అని దానికి గుర్తుగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కోర్ట్ ప్లీడర్ కిరణ్ కుమార్, రాష్ట్ర మైనారిటీ నాయకులు కమర్ మియా, అక్తర్, వనపర్తి జిల్లామైనారిటీ అధ్యక్షులు సమద్ మియా, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐపిసి అధ్యక్షులు నాగార్జునవనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ చీూఖ× అధ్యక్షుడు రోహిత్,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు , జయన్న తిరుమలాపురం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి

సిద్దిపేట: రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మరియు చెర్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ ఐడీఓసీ, సిద్దిపేటలోని మినీ కాన్ఫరెన్స్ హాల్జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన జిల్లాలోని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ప్రక్రియను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి మున్సిపాలిటీలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. మహిళా రిజర్వేషన్‌లను డ్రా పద్ధతిలో ఆయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నా

### ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జనంపల్లి సర్పంచ్

వనపర్తి: పెబ్బేరు మండలం జనుంపల్లి గ్రామ సర్పంచ్ పద్మా హనుమంతు శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని నంది హిల్స్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచ్ పద్మమ్మ హనుమంతు తో పాటు వార్డు సభ్యులు బాల చంద్రయ్య పరుశురాం రాములు నాగేంద్రం కు శాలువల తో సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడాలని తన సహకారం ఎప్పుడూ ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు మాధవరెడ్డి, బాలకృష్ణ, కృష్ణకుమార్, వెంకటేశ్వర రెడ్డి, హరీష్, ఖాన్, నాగేష్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్: కొండాపూర్ స్క్రాప్ గోదాంలో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. కెఎంకే షూటింగ్ డెకరేషన్ మెట్రో గోదాంలో ప్రమాదం జరిగింది. ఘటనలో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. ఫైర్ ఇంజన్లు మంటలను కంట్రోల్ చేసేనేసిందుకు రంగం లోకి దిగాయి. ప్రయాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.



# అమరావతి వర్సెస్ ఫ్యూచర్ సిటీ

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలు చెరో క్రొత్త నగరాన్ని నిర్మించే పనిలో ఉన్నాయి. ఏపీ ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్మించే ప్రయత్నం గత ఆరేళ్లు గా చేస్తూనే ఉన్నారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాదును అనుకునే మరో నగరాన్ని సృష్టించడం కోసం చాలా కష్టపడుతున్నారు. ఒకప్పుడు ఒకే పార్టీలో ఉన్న ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు తమ తమ డ్రీం ప్రాజెక్టులను సాకరం చేసే పనిలో పడ్డారు. రాజకీయంగా తెలంగాణ సీయం రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యర్థులు పదేపదే తెలంగాణ మూవ్ మెంట్ సమయంలో ఆయన పాత్ర పై ప్రశ్నలు సంధిస్తూ ఉంటారు. వాటికి చెక్ పెట్టేందుకు తనదైన బ్రాండ్ ను ప్రమోట్ చేసేందుకు ఫ్యూచర్ సిటీ పేరుతో మరో కొత్త నగరాన్ని సృష్టించే పనిలో రేవంత్ పడ్డారు. హైదరాబాదును ఆడుకుహైదరాబాదును ఆనుకుని నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రమోషన్స్ కోసం ఇటీవల ఆయన ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ సమిట్ టాక్ అఫ్ ది స్టేట్ అయింది. ముందుగా ఫ్యూచర్ సిటీ కోసం 30 వేల ఎకరాల్లో దీన్ని నిర్మిస్తుండగా భవిష్యత్ లో దాదాపు లక్షా ఎనభై వేలకు పైగా ఎకరాల్లో విస్తరించే ఆలోచనలో ఉన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో నిర్మిస్తున్న ఈ నగరం ఔటర్ రింగ్ రోడ్, శ్రీశైలం రోడ్డు, నాగర్జున సాగర్ రోడ్ ల మధ్య శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు ఒక 30 కిమీ దూరం లో రానుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు కు సైబర్ సిటీ, వైఎస్ ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ నిర్మాతలుగా పేరు ఉంది. ఇప్పుడు ఫ్యూచర్ సిటీ నిర్మాత గా గా తన పేరు ఉండాలని తెలంగాణ ప్రస్తుత సీయం రేవంత్ రెడ్డి ట్రై చేస్తున్నారు. ఈ సిటీ లో ఫార్మా, %ూ×%, ఎంటర్టైన్మెంట్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, హెల్త్ రంగాలను ప్రోత్సహించేలా 6 థీమ్ సిటీలను నిర్మించే ప్లాన్ చేశారు రేవంత్. ఇప్పటికే ఆ దిశగా పెట్టుబడులను ఆకర్షించే పనిలో పడింది తెలంగాణ ప్రభుత్వం. కనీసం 10 లక్షల మంది నివసించేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వానికి పెట్టుబడుల ఆకర్షణ పెద్ద కష్టం కాదు. హైదరాబాద్ పేరుతో ఆల్రెడీ ఎస్టాబ్లిష్ అయిన ప్రపంచ స్థాయి సిటీ వారికీ అండగా ఉంది. కేంద్రంపై మరీ ఎక్కువ గా ఆధార పడాల్సిన అవసరం రేవంత్ కు లేదు. ఈ క్రొత్త సిటీ నిర్మాణ పర్యవేక్షణ కు ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ ఆధారిటీ ని కూడా ఏర్పాటు చేశారు. ఈ ఫ్యూచర్ సిటీ ని తెలంగాణ లోని అన్ని ప్రాంతాలతో డైరెక్ట్ గా కనెక్ట్ చేసే రోడ్లు రెడీ చేస్తున్నారు. అలాగే ఫ్యూచర్ సిటీ ని అమరావతి మీదుగా మచిలీపట్నం పోర్ట్ తో లింక్ చేసే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కు కూడా ప్రయత్నాలు కొలిక్కి వస్తున్నాయి. 2028 ఎన్నికల టార్గెట్ గా ఫ్యూచర్ సిటీ తొలి దశ పూర్తి చేసే పనుల్లో సీయం రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారు. ఏపీ రాజధాని నిర్మాత గా తనపేరు నిలబడి పోవాలని సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రయత్నం అమరావతి. మధ్యలో జగన్ ప్రభుత్వం ఉన్న 5ఏళ్ళు తీసేస్తే ఇప్పటికి అమరావతి పనులు మొదలై 6ఏళ్ళు అయింది. ప్రజల నుండి సేకరించిన 33వేల ఎకరాలకు తోడు మరో 23 వేల ఎకరాల వరకూ (ప్రస్తుతానికి) భూమి ల్యాండ్ పూలింగ్ లో తీసుకుని అక్కడ ప్రపంచ స్థాయి రాజధాని ని 9విభాగాలుగా (నవ నగరాలు ) కట్టాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతానికి %జ=ణూ% బిల్డింగ్, అసెంబ్లీ, హై కోర్ట్, సచివాలయం (తాత్కాలికం ) మినహామిగిలిన బిల్డింగ్స్ ఏవీ రెడీ కాలేదు. క్వాంటం వ్యాలీ వస్తుంది అని చెబుతున్నా దాని స్వరూపం పై స్పష్టత రావాల్సి ఉంది. సమస్య ఏమిటంటే ప్రవేట్ పెట్టుబడులు అమరావతిలో ఇంకా పూర్తిగా కార్యరూరం దాల్చలేదు. కేంద్రం నుండి కూడా పూర్తి స్థాయిలో అమరావతి కి సాయం అందుతుందా అంటే లేదనే చెప్పాలి. ఇచ్చేదంతా అప్పుగానే ఇస్తున్నారు. పైగా ఏపీ కి రెవెన్యూ పరం గా అండగా నిలబడే హైదరాబాద్ లాంటి నగరం లేదు. అయినప్పటికీ చంద్రబాబు మొండిగా అమరావతి కోసం పోరాడుతున్నారు. ఏదేమైనా 2029 ఎన్నికలకు ముందుగానే అమరావతి కి ఒక రూపం తేవాల్సిన అవసరం పొలిటికల్ గా చంద్రబాబు పై ఉంది. ప్రస్తుతానికి అయితే ఒక మేర రేవంత్ ఫ్యూచర్ సిటీ పనులు కాస్త స్పీడ్ గా జరుగుతున్నట్టు కనిపిస్తున్నా చంద్రబాబు కూడా ప్రతికూల పరిస్థితుల్లోనూ తాను అనుకున్నది సాధించి తీరతారని ఆయన అభిమానులు కూటమి నేతలు అంటున్నారు

# ఆందోళనకరంగా రూపాయి పతనం !

**రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది.**



ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యధేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది. ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92-94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500-69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు

రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

## హడ్కో నుంచి 5 వేల కోట్ల రుణం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పనులను వేగవంతం చేస్తోంది. ఇందుకోసం హడ్కో నుంచి ప్రభుత్వం రూ. 5 వేల కోట్ల రుణాన్ని సమీకరించింది. ఈ నిధులతో నిలిచిపోయిన పాత బిల్లులను త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. వచ్చే మార్చి 31 నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలకు గ్రీన్ చానెల్ ద్వారా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్లలోకి డబ్బులు నేరుగా వెళ్లనున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక వనరుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం హడ్కో నుండి రూ. 5 వేల కోట్ల భారీ రుణాన్ని తీసుకుంది. ఈ నిధుల రాకతో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల బిల్లులను త్వరలోనే వారి వారి ఖాతాల్లో జమ చేసేందుకు హౌసింగ్ అధికారులు కసరత్తు పూర్తి చేశారు. బేస్మెంట్, స్లాబ్ మరియు ఫినిషింగ్ వంటి వివిధ దశల్లో ఉన్న ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం ప్రతీ సోమవారం గ్రీన్ చానెల్ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు పంపిణీ చేయనుంది. నిధుల లభ్యత పెరగడంతో.. క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి నిధులు విడుదల చేయాలని కలెక్టర్లు , ప్రాజెక్టు డైరెక్టర్లకు ఆదేశాలు అందాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు.. అంటే మార్చి 31 నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.48 లక్షల ఇళ్ల పనులు కొనసాగుతుండగా.. ఇప్పటికే 60 వేల ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయి. హౌసింగ్ సెక్రటరీ, కార్పొరేషన్ అధికారులు నిత్యం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు

# ఏపీ సమస్యలపై తెలంగాణలో ఆందోళన...

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొందరు చేస్తున్న పనులు పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నాయి. చాలామంది నేతలు ఏపీలో రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ మాత్రం పక్క రాష్ట్రాల్లో చేస్తున్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి వారంలో మూడు రోజులు పాటు తాడేపల్లి కి వచ్చి పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. మిగతా నాలుగు రోజులు బెంగళూరుకు పరిమితం అవుతున్నారు. అయితే ఆయనను చూసి ఇప్పుడు కొత్తగా యాంకర్ శ్యామల లాంటి వారు సైతం ఏపీని తొంగి చూడడం లేదు. హైదరాబాదులో ఉంటూ ప్రత్యేక వీడియోలు విడుదల చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై అధికార ప్రతినిధి హోదాలో ఇలా వీడియోలు తీసి మీడియాకు అందిస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు



పెడుతున్నారు. అంతవరకు ఓకే కానీ.. ఏకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సైతం హైదరాబాదులోనే.. అది కూడా తాను నివాసం ఉంటున్న కూకట్పల్లి ప్రాంతంలోనే నిర్వహిస్తుండడం మాత్రం కాస్త అతిగా మారుతుంది. సోషల్ మీడియావచ్చాక రాజకీయ పార్టీల తీరు మారింది. ఆ పార్టీ కార్యక్రమాల తీరు కూడా మార్చేశారు. ఎక్కడో విదేశాల్లో ఉంటే సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాకు జత చేస్తున్నారు. మెయిన్ మీడియా కూడా అదే వీడియోను ప్రసారం చేసి వారికి ఎనలేని ప్రచారం కల్పిస్తోంది. అయితే పెద్ద నేతలు వరకు ఓకే కానీ అధికార ప్రతినిధి హోదాలో.. పనిచేస్తున్న యాంకర్ శ్యామల లాంటి వారు కూడా ఇలా చేయడం ఏంటి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక ప్రశ్న వినిపిస్తోంది. పైగా ఆమెకు ఆర్థిక ప్రయోజనం ఉందన్న టాక్ ఉంది. జీతాల రూపంలో సేవలు అందిస్తున్నారు అన్న మాట వినిపిస్తోంది. ఇటీవల పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టయ్యారు. అయితే ఆమెకు ఆ విషయం తెలియదు అన్నట్టు ఉంది. వారు రెండు రోజుల క్రితం అరెస్టు అయితే.. ఆమె నిన్ననే కారుమూరి వెంకటరెడ్డి అనే నేత కలిసి కూకట్పల్లిలో ఆందోళన చేశారు. అంతకు ముందు కూడా ఆమె ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఒక ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు హైదరాబాదులో. అక్కడే సంతకాల సేకరణ చేపట్టారు. అయితే ఆమె ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతూ హైదరాబాదులో ఉంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం తన బుల్లితెర కెరీర్ ను వదులుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి కొంత మొత్తం జీతం అందుకుంటున్నారన్న టాక్ ఉంది. అందుకే కాబోలు హైదరాబాదు నుంచి తన రాజకీయాలను సాగిస్తున్నారు. అయితే తమకు అలాంటి అవకాశం కల్పించాలని ఇప్పుడు వైసీపీ నేతలు పార్టీ హై కమాండ్ ను కోరుతున్నారు. ఎక్కడో వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయం చేస్తాము అంటూ సెటైర్లు వేస్తున్న వారు ఉన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.